క్లుప్తంగా

నాయీ బ్రాహ్మణులకు తోడ్పాటునందిస్తా



పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్‌ ముద్దం నర్సింహాయాదవ్‌

ఓల్డ్‌ బోయిన్‌పల్లి: నాయీ బ్రాహ్మణులు ఆర్థికాభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందిస్తానని ఓల్డ్‌ బోయిన్‌పల్లి డివిజన్‌ కార్పొరేటర్‌ ముద్దం నర్సింహాయాదవ్‌ అన్నారు. నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సొంత నిధులతో నిర్మిస్తున్న భవనం మొదటి అంతస్తు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం నర్సింగ్‌ రావు, చందుయాదవ్‌, బుర్రి యాదగిరి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు యాదగిరి, నారాయణ, శివ, సంజీవ్‌, నరసింహ, మల్లేశం, మోహన్‌రాజు, నగేశ్‌, రమేశ్‌, కుమార్‌, సుభాష్‌ గణేశ్‌, కనకరాజు, మోహన్‌, తారక్‌, పాండు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



వీక్షిస్తున్న భక్తులు

మూసాపేట: భరత్‌నగర్‌కాలనీలోని హరిహర క్షేత్రం ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అలాగే శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్న సమారాధన చేశారు. ఈనెల 4 వరకు ప్రత్యేక పూజలు ఉంటాయని ఆలయ కమిటీ చైర్మన్‌ నాగిరెడ్డి తెలిపారు. సాయంత్రం 5 గంటలకు శ్రీవారి ఉత్సవమూర్తులను భరత్‌ నగర కాలనీ పురవీధుల్లో ఊరేగించారు.

శిల్పా లే అవుట్‌ స్టేజ్‌-2 ఫ్లైఓవర్‌ త్వరలో ప్రారంభం



కొండాపూర్‌ వైపు జరుగుతున్న ఫ్లైఓవర్‌ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి: నియోజకవర్గంలో మరో ఫ్లైఓవర్‌ను త్వరలో ప్రారంభించనున్నట్టు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ వెల్లడించారు. సోమవారం గచ్చిబౌలిలోని ఓఆర్‌ఆర్‌ జంక్షన్‌ నుంచి శిల్పా లేఅవుట్‌ స్టేజ్‌–2 కొండాపూర్‌ వైపు నిర్మిస్తున్న ఫ్లైఓవర్‌ పనులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గచ్చిబౌలి ఔటర్‌ రింగురోడ్డు జంక్షన్‌ నుంచి శిల్పా లేఔట్‌ కొండాపూర్‌ వైపు రూ.446.13 కోట్ల వ్యయంతో ఆరు లేన్ల బై డైరెక్షన్‌ ఫ్లైఓవర్‌లో భాగంగా కొండాపూర్‌ వైపు నిర్మిస్తున్న ఫ్లైఓవర్‌ పనులు పూర్తికావొచ్చాయని తెలిపారు. ఔటర్‌ రింగురోడ్డుకు కనెక్టివిటీని మెరుగుపర్చడమే కాకుండా గచ్చిబౌలి జంక్షన్‌లో ట్రాఫిక్‌ రద్దీని తగ్గించేందుకు వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం (ఎస్‌ఆర్‌డీపీ) లో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఫ్లైఓవర్‌ పొడవు 816 మీటర్లు , వెడల్పు 24 మీటర్లతో నిర్మించారన్నారు . ఇది హైటెక్‌ సిటీ, ఫైనాన్షియల్‌ డిస్ట్రిక్ట్‌లకు మధ్య వారధిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు డీఈ హరీష్‌, ఏఈ శివకృష్ణ ట్రాఫిక్‌ సీఐ సురేష్‌, నాయకులు గణేష్‌ముదిరాజ్‌, శ్రీనివాస్‌ యాదవ్‌, జంగయ్యయాదవ్‌, సత్యనారాయణ, చాంద్‌పాషా, శశాంక్‌, గణపతి తదితరులు పాల్గొన్నారు.

ఆధార్‌ అవస్థలు..!



మీ సేవా కేంద్రంలో ఆధార్‌ అప్‌డేట్‌ చేసుకునేందుకు బారులు తీరిన ప్రజలు

- అప్‌డేట్‌ కోసం మీసేవా కేంద్రానికి క్యూ
- సిబ్బంది తక్కువ..పని ఎక్కువ
- రోజుకు 50 మందికే అవకాశం
- గంటల తరబడి వేచి ఉంటున్న ప్రజలు

మోతీనగర్‌: ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆధార్‌ కార్డునే ప్రామాణికంగా పరిగణిస్తారు. అలాంటి కార్డు అప్‌డేట్‌ కోసం ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మూసాపేట డివిజన్‌లోని మోతీనగర్‌ ప్రధాన రోడ్డు మీ సేవా కేంద్రానికి ఆధార్‌ అప్‌డేట్‌ కోసం ఉదయం నుంచే క్యూలో ఉంటున్నారు. అల్లాపూర్‌, బోరబండ, శ్రీరామ్‌నగర్‌, రహమత్‌నగర్‌, ఎర్రగడ్డతో పాటు మోతీనగర్‌ సమీప ప్రాంత వాసులు ఇదే కేంద్రానికి వస్తుంటారు. ఉదయం 9 గంటలకు వారిలో 50 మందికి మాత్రమే టోకన్లు జారీ చేసి నిర్దిష్ట సమయం కేటాయించి రావాలని సూచిస్తారు. చాలామంది ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు నివసించే ఈ ప్రాంతంలో ఒక్కటే మీ సేవా కేంద్రం ఉండడం.. అందులోనూ సరిపడా సిబ్బంది లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతి, రాజీవ్‌ యువ వికాసం వంటి పథకాలకు మీ సేవలోనే దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. పదేళ్లు దాటిన వారు అప్‌డేట్‌ చేసుకోవడం తప్పనిసరి అని ప్రభుత్వం సూచించింది. అంతేగాకుండా ఫింగర్‌ ప్రింట్స్‌ వంటివి నమోదు చేస్తారు. ఒకరికీ ఎంత లేదన్నా సుమారు అరగంట సమయం పడుతోంది. అలాంటిది 50 మందికి టోకన్‌ జారీ చేస్తే వారందరు ఉదయం నుంచి సాయంత్రం వరకు మీ సేవా కేంద్రం వద్దే వేచి చూడాల్సి వస్తోంది. ఎక్కువ సంఖ్యలో సిబ్బందిని ఏర్పాటు చేసి అదనపు టోకన్లు జారీ చేస్తే కొంత మేర ఆధార్‌ అప్‌డేట్‌ కోసం, ఇతర పథకాలకు దరఖాస్తు చేసుకునే వారికి కొంత వెసులు బాటు ఉంటుందని పలువురు స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో గురుకుల విద్యార్థుల సత్తా

రాయదుర్గం: జేఈఈ అడ్వాన్స్‌డ్‌ –2025లో గౌలిదొడ్డిలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల బాలికలు సత్తా చాటారు. ప్రిన్సిపల్‌ కల్పన తెలిపిన వివరాల ప్రకారం జేఈఈ పరీక్షకు 60 మంది విద్యార్థినులు హాజరవగా అందులో ఎన్‌ఐటీలో 20 మంది, ఐఐటీల్లో 12 మంది విద్యార్థినులకు సీట్లు వస్తాయని చెప్పారు. సమష్టి కృషితోనే సాధ్యమైందని ఆమె వివరించారు.



అమృత 1156 ర్యాంకు



నిహారిక 1,249 ర్యాంకు

గురుకుల బాలుర కళాశాల టాపర్‌గా అశోక్‌ 82వ ర్యాంకు

జేఈఈ అడ్వాన్స్‌లో గురుకుల బాలురు సత్తా చాటారు. కళాశాల ప్రిన్సిపల్‌ అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం 21 మంది విద్యార్థులు డైరెక్ట్‌ ర్యాంకులు, సాధించగా మరో 19 మంది విద్యార్థులు ప్రిపరేటరీ ర్యాంకులు సాధించారు. కళాశాల టాపర్‌గా అశోక్‌ 82వ ర్యాంకు సాధించాడు.



తేజస్విని 1,778 ర్యాంకు



మానస 2,207 ర్యాంకు



స్ఫూర్తి 2,270 ర్యాంకు



అశోక్‌ 82వ ర్యాంకు



రాజశేఖర్‌ 160 ర్యాంకు



శివమణి 1,150 ర్యాంకు



శ్రీనివాస్‌ 1,356 ర్యాంకు



విజ్వల్‌ సింహ 1,632 ర్యాంకు



పవన్‌దీప్‌ 1,776 ర్యాంకు



భానుతేజ 1,995 ర్యాంకు

సమస్యలు పరిష్కరించాలని వినతి

జగద్గిరిగుట్ట: కుత్బుల్లాపూర్‌ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని బీజేపీ నాయకుడు జేకే శేఖర్‌ యాదవ్‌ కోరారు. ఈ మేరకు నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ ఈటల రాజేందర్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంపీ సానుకూలంగా స్పందించారని శేఖర్‌ యాదవ్‌ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌ రెడ్డి , 125 డివిజన్‌ కార్పొరేటర్‌ రావుల శేషగిరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన



శేరిలింగంపల్లి: చందానగర్‌ డివిజన్‌ తారానగర్‌ శ్మశానవాటికలో హోప్‌ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో రూ.1.20 లక్షల వ్యయంతో చేపట్టిన షెడ్డు నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఫౌండేషన్‌ చైర్మన్‌ కొండ విజయ్‌కుమార్‌ మాట్లాడుతూ స్థానికుల షెడ్డు కావాలని కోరారన్నారు. చందానగర్‌ డివిజన్‌ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, హోప్‌ ఫౌండేషన్‌ ప్రతినిధులు పాల్గొన్నారు.

‘మనూ’లో ఎంఏ పబ్లిక్‌ అడ్మినిస్ట్రేషన్‌లో ప్రవేశాలు

రాయదుర్గం: ఉర్దూ విశ్వవిద్యాలయంలోని పబ్లిక్‌ అడ్మినిస్ట్రేషన్‌ విభాగంలో ఎంఏ కోర్సుకు మెరిట్‌ ఆధారంగా ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయని పబ్లిక్‌ అడ్మినిస్ట్రేషన్‌ విభాగం హెడ్‌ డాక్టర్‌ సయ్యద్‌ నజీవుల్లా సోమవారం తెలిపారు. ఆన్‌లైన్‌ ద్వారా దరఖాస్తును సమర్పించడానికి చివరి తేదీ జూన్‌ 4 అని ఆయన పేర్కొన్నారు. గుర్తింపు పొందిన సంస్థ/విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా బ్యాచిలర్‌ డిగ్రీ లేదా తత్సమానం కలిగి ఉన్న అభ్యర్థులు, 10వ/12వ/గ్రాడ్యుయేషన్‌ స్థాయి లేదా మనూ ఆమోదించిన ఉర్దూ బోధనా మాధ్యమంతో సమాన మైన మదర్సా కోర్సులలో ఉర్దూను ఒక సబ్జెక్టు/భాషగా లేదా మాధ్యమంగా చదివిన వారు ప్రవేశానికి అర్హులని ఆయన వివరించారు. ఆన్‌లైన్‌ ద్వారా దరఖాస్తు ఫారమ్‌లు, ప్రాస్పెక్టస్‌లను యూనివర్సిటీ వెబ్‌సైట్‌ నుంచి పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు



వేంకటేశ్వర స్వామి దేవస్థానం



ప్రవేశ ద్వారం

మోతీనగర్‌: అల్లాపూర్‌ డివిజన్‌ వివేకానందనగర్‌ కాలనీలోని భూనీళ సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు ఈనెల 3 నుంచి 5 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు పులిగొల్ల శ్రీనివాస్‌ యాదవ్‌ పేర్కొన్నారు. 3 రోజుల పాటు పూజా కార్యక్రమాలు ఉంటాయని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

6 నుంచి వేంకటేశ్వర స్వామి..

మోతీనగర్‌: మూసాపేట డివిజన్‌ పాండురంగనగర్‌లోని ప్రసన్న వేంకటేశ్వర స్వామి 31వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 6 నుంచి 8 నిర్వహించనున్నట్లు ఆలయ పాలక కమిటీ చైర్మన్‌ బాకారం బుచ్చయ్య, ఆలయ కార్యనిర్వాహణాధికారి గుమ్మడిదల సుధాకర్‌ తెలిపారు. ఆలయ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. 3 రోజుల పాటు పలు పూజా కార్యక్రమాలు ఉంటాయని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట డివిజన్‌ కార్పొరేటర్‌ కొడిచర్ల మహేందర్‌, కూకట్‌పల్లి కాంగ్రెస్‌ ఇన్‌చార్జి బండి రమేశ్‌ హాజరుకానున్నట్లు తెలిపారు.



ఎమ్మెల్యే కృష్ణారావుకు ఆహ్వానపత్రిక అందించి సన్మానించిన దృశ్యం

ఎమ్మెల్యేకు ఆహ్వానం..

ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌ బాకారం బుచ్చయ్య, కార్యనిర్వాహణాధికారి గుమ్మడిదల సుధాకర్‌ బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఆహ్వానపత్రికను అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దూడల జనార్దన్‌ గౌడ్‌, నరసింహ, అనిల్‌కుమార్‌ చార్యులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్లే తల్లీబిడ్డ మృతి

- బాధిత కుటుంబ సభ్యులకు రూ. 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలి
- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్‌: బాలానగర్‌ ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్లే తల్లీబిడ్డ ప్రాణాలు కోల్పోయారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. ఆసుపత్రిని సోమవారం సందర్శించి బాధితురాలి కుటుంబ సభ్యులు, వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్‌ఎస్‌ హయాంలో రూ. 36 కోట్లతో కేపీహెచ్‌బీకాలనీలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తయినా కాంగ్రెస్‌ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. బాలానగర్‌, కేపీహెచ్‌బీ కాలనీలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణాలు చేపట్టాలని పలుమార్లు కలెక్టర్‌ను కోరినా ఫలితం లేకుండాపోయిందన్నారు. సరైన వైద్య సదుపాయాలు, వైద్యులు లేక తల్లీబిడ్డ చనిపోయారన్నారు. వారి చావుకు కలెక్టర్‌ బాధ్యత వహించి బాధిత కుటుంబానికి రూ. 25 లక్షల నష్టపరిహారం అందించాలని డిమాండ్‌ చేశారు. ఆయన వెంట కార్పొరేటర్‌ ఆవుల రవీందర్‌రెడ్డి, సీనియర్‌ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కుటుంబ సభ్యులు, వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కృష్ణారావు

హత్య కేసులో నిందితుల అరెస్ట్‌

మాదాపూర్‌: స్నేహితులతో కలసి మద్యం సేవిస్తున్న జయంత్‌గౌడ్‌ను గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు పొడిచి పారిపోయిన విషయం తెలిసిందే. కేసు దర్యాప్తులో భాగంగా పరారీలో ఉన్న వారిని మాదాపూర్‌ పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు మైనర్లు, నేరస్తుడు ఈశ్వర్‌ సింగ్‌ ఎర్రగడ్డకు చెందిన వాడిగా గుర్తించారు. ఈశ్వర్‌సింగ్‌ను రిమాండ్‌కు తరలించి, మైనర్లును హోమ్‌కి పంపినట్టు మాదాపూర్‌ పోలీసులు తెలిపారు.

ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

- జయశంకర్‌, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు
- జాతీయ జెండాను ఎగరేసిన ఎమ్మెల్యే, నాయకులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయాచోట్ల కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు, కాంగ్రెస్‌, బీజేపీ నాయకులు పాల్గొని ప్రొఫెసర్‌ జయశంకర్‌, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, జాతీయ జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాల సాధనే లక్ష్యంగా, వందలాది మంది విద్యార్థులు, యువత ప్రాణ త్యాగాలతో, సబ్బండ వర్గాల పోరాటంతో స్వరాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు. దశాబ్దాల పోరాటంతో 4 కోట్ల మంది ప్రజల తండ్లాటకు విముక్తి లభించిన రోజు అని అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని పేర్కొన్నారు.

ఓల్డ్‌ బోయిన్‌పల్లి డివిజన్‌లో..

ఓల్డ్‌ బోయిన్‌పల్లి: ఓల్డ్‌ బోయిన్‌పల్లి డివిజన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బీఆర్‌ఎస్‌ కార్యాలయం వద్ద కార్పొరేటర్‌ ముద్దం నర్సింహయాదవ్‌ జాతీయ జెండాను ఎగరేసి రాష్ట్ర సాధనలో పోరాడిన 35 మంది ఉద్యమకారులను శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఇర్ఫాన్‌, సయ్యద్‌ ఏజాజ్‌, మేకల హరినాథ్‌, బుర్రి యాదగిరి, గడ్డం నర్సింగ్‌రావు, బల్‌రాజు, వాసు యాదవ్‌, పోచయ్య, మట్టి శ్రీను, ఖదీర్‌, ఉదయ రాణి, సరోజదేవి, ఉమాదేవి, రాజకుమారి, పద్మదేవి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

బీజేపీ ఆధ్వర్యంలో డివిజన్‌ కాంటెస్టెడ్‌ కార్పొరేటర్‌ ఏనుగుల తిరుపతి పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరేసి స్వీట్లు పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మణిక్‌ రెడ్డి, నాయకులు శేఖర్‌, హరీత్‌సింగ్‌, అరుణ్‌, మణి, వరుణ్‌, కుమార్‌, సూర్య పాల్గొన్నారు.



క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు



కేపీహెచ్‌బీ ఆర్టీసీ బస్‌ స్టేషన్‌ వద్ద కూకట్‌పల్లి బీజేపీ అధ్యక్షుడు మాధవరం కాంతారావు



న్యూ రామారావునగర్‌లో కాంగ్రెస్‌ ఇన్‌చార్జి బండి రమేశ్‌, నాయకులు



శంషీగూడలోని ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేటర్‌ వెంకటేశ్‌ గౌడ్‌



ఎల్లమ్మబండలోని ప్రధాన రోడ్డులో సతీశ్‌ రావు తదితరులు



మాధవరం కాలనీలో మాధవరం కౌశిక్‌రావు తదితరులు



కేటీఆర్‌తో కార్పొరేటర్‌ మాధవరం రోజాదేవి రంగారావు



జేఎన్‌టీయూలో జాతీయ జెండా ఎగురవేసిన వీసీ టి. కిషన్‌ కుమార్‌ రెడ్డి తదితరులు



జాతీయ జెండా ఎగురవేసి వందనం చేస్తున్న కార్పొరేటర్‌ ముద్దం నర్సింహాయాదవ్‌ తదితరులు



బీజేపీ కార్యాలయం వద్ద ఏనుగుల తిరుపతి తదితరులు